




# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ,
జయశంకర్ భూపాలపల్లి,
వరంగల్, హన్మకొండ

శనివారం 20-09-2025 పేజీలు : 9


### మెడికల్ షాప్ యజమానుల

# మాయజాలం..

## అధికారుల పర్యవేక్షణ కొరవడి..

**పర్వతగిరి, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):** మీకు కడుపునొప్పి వస్తోందా... తల తిరిగి పోతుందా... నిద్రపట్టడం లేదా.. మందులు తెచ్చుకునేదెలా అని ఆందోళన చెందుతున్నా రా..? అందుకు మీరేం హైరానా పడాల్సిన పనిలేదు మీకు ఏ మందులు కావాలంటే మందులు ఇట్టే మెడికల్ దుకాణంలో దొరుకుతాయి. డాక్టర్ రిసిప్ట్, లేకపోయినా సరే మీకు అవసరమైన మందులను ఇచ్చేస్తున్నారు. పైగా మీకున్న సమస్యను మెడికల్ దుకాణం సిబ్బందికి చెబితే చాలు ఏ మందులు వేసుకోవాలో రోజుకు ఎన్ని వేసుకోవాలో కూడా వారే చెప్పేస్తారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండల వ్యాప్తంగా కొన్ని మెడికల్ దుకాణాలలో యథేచ్ఛగా సాగుతోంది

7లో...

- డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండానే మెడిసిన్ అమ్మకాలు నో రూల్స్.. ఓన్లీ సేల్స్..!
- మందుల షాపుల్లో కానరాని ఫార్మసిస్టులు..?.
- ఔషధ నియంత్రణ అధికారులకు ముడుపులు అందినట్టేనా.





### బీసీలకు ప్రతి ఏడాది లక్ష కోట్ల

# బడ్జెట్ కేటాయింపు చేయాలి

- తెలంగాణ రాష్ట్రంలో భూమి లేని బీసీలకు 2 ఎకరాలను అధికారంలోకి వచ్చాక పంపిణీ చేస్తాం.
- అగ్రవర్ణ పేదలకు ఇండ్లు కట్టి ఇస్తాం. - విద్య ఉద్యోగాలలో జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్ ఇస్తాం
- తెలంగాణలోని అన్ని వర్గాలకు కార్పోరేట్ స్థాయిలో ఉచిత విద్య వైద్యం అందిస్తాం

తెలంగాణ రాజ్యాధికార వ్యవస్థాపక అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మీడియా సమావేశం

మిగతా 5లో...

## ప్రణాళిక బద్ధంగా స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ చేపట్టాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పై డీఈవోలు, ఈఆర్ఓలతో జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన సీఈఓ**




**వరంగల్ జిల్లా కలెక్టరేట్ సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి):** ప్రణాళిక బద్ధంగా స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్లు మరియు డీఈవోలు, ఈఆర్ ఓ లతో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి ఈ వీసి లో పాల్గోన్నారు.

మిగతా 3లో...

### సురేఖమ్మ.. నువ్వు

# సల్లంగుండాలె!

- 20 బాధిత కుటుంబాలకు రూ. కోటి ఐదు లక్షలు అందజేసిన మంత్రి సురేఖ
- డెత్ గ్రాట్యూటీ సత్వరంగా ఇచ్చినందుకు మంత్రికి బాధిత కుటుంబీకుల కృతజ్ఞతలు

5 లో..



## ఘనంగా పైడాకుల అశోక్ జన్మదిన వేడుకలు



**వాజేడు, సెప్టెంబర్ 19, (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ 40వ జన్మదిన వేడుకలను వాజేడు మండలంలోని ధర్మవరం గ్రామంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విక్రాంత్ మాట్లాడుతూ అహర్నిశలు కష్టపడుతూ ములుగు జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ నిండు నూరేళ్ళ, ఆయురారోగ్యాలతో జీవిస్తూ పార్టీని మరింతగా అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ వాజేడు మండల అధ్యక్షుడు గౌరారపు సర్వేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు ములుగు జిల్లా యాదవ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లగాసు రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ట నరసింహారావు, ధనిశెట్టి రాంబాబు, బొల్లె రమేష్, మహిళలు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్టియు సంఘం డైరీ ఆవిష్కరణ



**వాజేడు, సెప్టెంబర్ 19, (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో తెలంగాణ పిఆర్టియు సంఘం వార్షిక డైరీని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్, మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) వెంకటేశ్వరరావు లు సంయుక్తంగా శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిఆర్టియు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోరిక రామన్న నాయక్ మాట్లాడుతూ పిఆర్టియు సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గాలిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి నాయకత్వంలో సంఘం ప్రతి జిల్లాలో బలపడుతూ ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. అలాగే ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పిఆర్టియు సంఘం వాజేడు మండల అధ్యక్షుడు సతీష్, ప్రధాన కార్యదర్శి సంధ్య, పిఆర్టియు సంఘం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు సాయం అందజేత







**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 19(ప్రజాజ్యోతి):** సనాతన హిందూ సేవా సమితి బాధ్యులు రెండు బీద కుటుంబాలకు చేయూత అందించారు. రెండు నెలలకు సరిపడా బియ్యం మరియు నిత్యావసరాలు అందించారు. దుగ్గొండి మండలం తొగర్రాయి గ్రామానికి చెందిన తుమ్మలపెల్లి రామరాజు కరెంట్ పని చేస్తుండగా ఇటీవలే షార్ట్ సర్క్యూట్ ప్రమాదంలో చేయి, కాళ్ళు మరియు ఛాతి భాగం కాలిపోవడం జరిగింది. తనకు వైద్య ఖర్చులు, ఇటు కుటుంబ పోషణ భారంగా మారి ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నారు. అలాగే వరంగల్ ఉర్సు ప్రాంతానికి చెందిన సోమ నరసయ్య కూడా ఎటువంటి ఆధారం లేక ఇబ్బందికరంగా ఉన్న విషయాన్ని తెలుసుకున్న సనాతన హిందూ సేవా సమితి బాధ్యులు రెండు నెలల సరిపడా బియ్యం, ఇతర నిత్యవసర వస్తువులు అందజేశారు. ఇప్పటికీ 113 సేవా కార్యక్రమాలు పూర్తి చేసినట్లు సమితి అధ్యక్షుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ వ్యవస్థాపకుడు తాళ్లపల్లి నగేష్, సలహాదారు ప్రతాపగిరి గణేష్, గ్రూప్ సభ్యులు నోముల మహేష్ బాబు, గంగిడి ధర్మారెడ్డి, బడుగు రాము, బైరిశెట్టి కార్తీక్, గుర్రపు రాంచందర్, అవునూరి రాజేష్, ముత్యం మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సంగెం మండలంలో బీఆరెస్ కాంగ్రెస్ పార్టీలకు షాక్....బీజేపీ పార్టీలో భారీగా చేరికలు

**-కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా..ఎవరు కూడా భయపడొద్దు ధైర్యంగా ఉండండి అండగా ఉంటాను**

**-డాక్టర్ పగడాల కాళిప్రసాద్ రావు**



**సంగెం,సెప్టెంబర్19(ప్రజాజ్యోతి):** భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు నాయకులు ఎవరు కూడా భయపడొద్దని ధైర్యంగా ఉండి మండలంలో బీజేపీ పార్టీని బలోపేతం చేయాలని పరకాల నియోజకవర్గ బీజేపీ పార్టీ కాన్టెస్టడ్ డాక్టర్ పగడాల కాళిప్రసాద్ రావు అన్నారు.శుక్రవారం రోజున మండలంలోని కుంటపల్లి చింతలపల్లి గ్రామాలకు చెందిన బీఆరెస్ కాంగ్రెస్ పార్టీల నుండి దాదాపు 150 మంది కార్యకర్తలు బిజెపి పార్టీలో చేరగా వారికి పరకాల నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు పార్టీ కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది.బిజెపి పార్టీలో చేరిన వారిలో..కుంటపల్లి గ్రామం నుండి సంగే సూరయ్య,మాజీ వార్డు సభ్యులు కీసరి పైడి,శ్రావణ్,రాజు,రాజు,యూత్ నాయకుడు పాశంనాగరాజు,కుమార్,అరుణ్,సుధాకర్,నాగరాజు,అనిల్,మొగిలి,నాగరాజు,రాజ్‌కుమార్,సాంబయ్య,లింగమూర్తి,రాజు,ప్రశాంత్,అనిల్,రాజు,యోగి,బిక్షపతి,చేరగా చింతలపల్లి గ్రామం వాలునాయక్ తండాకు చెందిన బాదావత్ రాజేష్,బోడ వసంత్ కుమార్,బానోత్ అనిల్ కుమార్,బానోత్ సబ్బులు,బోడ బాలు,బానోతు భాస్కర్,అజ్మీరా రాజన్న,బిజెపిలో చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు ధామేరుప్పుల చంద్రమౌళి(సీఎం),జిల్లా కౌన్సిల్ మెంబర్ బుట్టి కుమారస్వామి,కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బెజ్జంకి శేషాద్రి,మాజీ సర్పంచ్ వాసం సురేష్,గొర్ల కాపారుల కన్వీనర్ జక్క చేరాలు యాదవ్,మండల ప్రధాన కార్యదర్శి ఫైండ్ల శ్యామ్,మండల ప్రధాన కార్యదర్శి గుండేటి పవన్ సాయి,మండల కార్యదర్శి సతీష్,చంద్రశేఖర్,మాజీ మండల కోశాధికారి కరుణాకర్,నరేష్,విరస్వామీ,తదితరులు పాల్గొన్నారు.

## తరిగొప్పుల జడ్పీ హైస్కూల్‌లో విద్యార్థిగా నడిచిన అడుగులు ప్రధానోపాధ్యాయుడిగా నిలిచిన క్షణాలు రవీందర్‌కు ఆత్మీయ వీడ్కోలు




**తరిగొప్పుల సెప్టెంబర్ 19 ప్రజాజ్యోతి:** జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి భదిలి పై నెల్లుట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రమోషన్ లో వెళ్తున్న ఉపాధ్యాయుడు బానోత్ రవీందర్ కి శుక్రవారం ఘనంగా వీడ్కోలు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు రవీందర్ ని పూలమాలలు, శాలువా, మేమెంటోతో సత్కరించారు. విద్యార్థులు ఆటపాటలతో హుషారెత్తించి గురువులపై తమ అభిమానాన్ని చాటుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి జానకి హాజరయ్యారు. అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగి జీవితంలో బదిలీలు సహజం. ఎక్కడ పని చేసినా వారి సేవలు, జ్ఞాపకాలు మాత్రం చిరస్థాయిగా నిలుస్తాయి. కృషి, క్రమశిక్షణ, నిజాయితీతో విద్యాభ్యాసం చేసినప్పుడే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చు అని పేర్కొన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు రవీందర్ తో గడిపిన అనుభవాలను గుర్తు చేసుకున్నారు. రవీందర్ మాట్లాడుతూ 1995-96లో నేను విద్యార్థిగా చదువుకున్న ఈ తరిగొప్పుల జడ్పీ హైస్కూల్‌లో ఇరవై ఏళ్ల తరువాత ప్రధానోపాధ్యాయుడిగా పనిచేయడం నాకు గర్వకారణం. ఇక్కడ పని చేసిన కాలం నాకు మరపురాని అనుభవం. ఉపాధ్యాయుల సహకారం, విద్యార్థుల ప్రేమ నాకు అమూల్యం. ఉద్యోగ జీవితంలో బదిలీలు సహజం కానీ ఎక్కడ పని చేసినా మన సేవలు, జ్ఞాపకాలు మాత్రమే చిరస్థాయిగా నిలుస్తాయి. ఈ పాఠశాల అభివృద్ధిలో నాకు తోడ్పడిన ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక ధన్యవాదాలు." ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాలెపు విజయ, గాదె జోసెఫ్ బేబి, మహమ్మద్ యూసుఫ్ పాషా, తాటిపల్లి పద్మ, ఆవుల అమర్నాథ్, దొంతుల శ్రీనివాస్, గూడ నాగరాణి, మారోజు కవితశ్రీ, నాగవెల్లి అనిత, తెజావత్ శ్రీనివాస్, పుప్పాల సుమలత, పాకాల కుమారస్వామి, గొపగాని సంధ్య, సయ్యద్ ఖాజా నసీరుద్దీన్, ఏలే నరేందర్, కౌడ లక్ష్మీనారాయణ, రిటైర్డ్ ఉపాధ్యాయులు మచ్చ చిరంజీవులు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బొంతగట్టు నాగారం అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం



**తరిగొప్పుల సెప్టెంబర్ 19 ప్రజాజ్యోతి :** బొంతగట్టు నాగారం అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా పోషణ మాసం మీటింగ్ ఏర్పాటు చేసి, చిరుదాన్యాలు, అనుబంధ పోషకాహారాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. తల్లిదండ్రులతో పోషకాహారం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో మాలతి, కార్యదర్శి రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ జె.రాజు, ఆశా వర్కర్ జ్యోతి, అంగన్వాడీ టీచర్ భాగ్యలక్ష్మి, ఆయా నర్సమ్మ, గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళిక బద్ధంగా స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ చేపట్టాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పై డీఈవోలు, ఈఆర్ ఓ లతో జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన సీఈఓ**







**వరంగల్ జిల్లా కలెక్టరేట్ సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి):** ప్రణాళిక బద్ధంగా స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్లు మరియు డీఈవోలు, ఈఆర్ ఓ లతో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి ఈ వీసి లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్ నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్ డేటా ను 2025 ఎస్.ఎస్.ఆర్ డేటా తో సరిపోల్చు కోవాలని ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్ర స్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు.ఎస్.ఐ.ఆర్ నిర్వహణ పై మాస్టర్ ట్రైయినర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. బీహార్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఇటీవల ఎస్.ఐ.ఆర్ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసిల్దారులు, బి.ఎల్.ఓ సూపర్వైజర్లతో రెగ్యులర్గా సమావేశాలు నిర్వహించాలని, ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించుకొనిఎస్.ఐ.ఆర్ చేపట్టేలా కార్యాచరణ తయారు చేయాలని అన్నారు.జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ కు చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని తెలిపారు. ఓటరు జాబితాల సరి పోల్చే ప్రక్రియను ఈఆర్ ఓ లు, ఎన్నికల విభాగం అధికారుల సమన్వయంతో వేగవంతం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, రెవెన్యూ డివిజనల్ అధికారులు సత్య పాల్ రెడ్డి, ఉమారాణి , తహసిల్దార్లు ఇక్బాల్, విజయ్ సాగర్, రవిచంద్ర రెడ్డి కలెక్టరేట్ ఎన్నికల విభాగం డిటి రంజిత్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అట్రాసిటీ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చొరవ

**జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద**




**వరంగల్ జిల్లా కలెక్టరేట్ సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి):** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని బాధితులకు సత్వర న్యాయం చేకూర్చాలని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ డా..సత్య శారదసంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో అట్రాసిటీ కేసుల పెండింగ్, పురోగతిపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్వివిధ అంశాలపై చర్చించి కేసుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు.సమావేశంలో భాగంగాజిల్లా సాంఘిక సంక్షేమ అధికారి భాగ్యలక్ష్మి, గత సమావేశంలో చర్చించి తీసుకొన్న చర్యల గురించి వివరిస్తూ, ప్రస్తుతం 26 కేసు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్పెండింగ్ ట్రయల్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిని సారించాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో అట్రాసిటీ అంశాలతో ముడిపడి ఉన్న సంఘటనల గురించి ఎప్పటికప్పుడు తమ దృష్టికి తేవాలని అన్నారు.ప్రతీ నెల తప్పనిసరిగా గ్రామాల్లో సివిల్ రైట్స్ డే నిర్వహించే సమావేశానికి తహసీల్దార్,ఎస్హెచ్ఓలు సంబంధిత శాఖల అధికారులు హాజరవ్వాలని కలెక్టర్ అన్నారు. గ్రామల్లో గుడుంబా, గంజాయి అరికట్టుటకు ఎక్సైజ్ అధికారులు శ్రద్ధ పెట్టాలని అన్నారు. కళాజాత బృందాల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు.ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలను పరిగణలోకి తీసుకుని సమస్యలు పరిష్కార దిశగా కృషి చేస్తామని కలెక్టర్ అన్నారు.ఏసీపీ శుభం ప్రకాష్ మాట్లాడుతూఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించిన ఘటనలు చోటు చేసుకున్నప్పుడు పోలీస్ శాఖ తరపున బాధితులకు తప్పని సరిగా పూర్తి న్యాయం జరిగేలా కృషి చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు బిర్రు మహేందర్ మాట్లాడుతూ ప్రతినెలా సివిల్ రైట్స్ డే అధికారులు అందరు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విషయంలో ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా చూడాలని, నల్లబెల్లిలో ఎమ్మార్వో, ఆర్ ఐ ల మధ్య నెలకొన్న అంశంపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, అలాగే ఎస్సీ ఎస్టీలకు మానిటరీ బెనిఫిట్స్ త్వరగా వచ్చేలా చూడాలని కోరారు. అందుకు జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంటామన్నారు.ఈ సమీక్ష లో జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, జడ్పీ సీఈవో రాం రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి సౌజన్య , సహాయ ఎక్సైజ్ సూపరింటెండెంట్ మురళి , డీఈఓ రంగయ్య నాయుడు, డిడబ్ల్యుఓ రాజమణి, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి , ఉమారాణి, ఏసీపీ లు రవీందర్, వెంకటేష్ ఎస్ హెచ్ వో లు విజిలెన్సు, మానిటరింగ్ కమిటీ సభ్యులు బిర్రు మహేందర్, చిన్న స్వామి, యాదగిరి, మహేందర్, విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతే సేవా కార్యక్రమంలో భాగస్వాములవ్వండి: రాణా.



**నర్సంపేట/ప్రజాజ్యోతిః** భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా ' సేవా పక్షం' కార్యక్రమాలలో భాగంగా రాష్ట్ర పార్టీ మరియు జిల్లా పార్టీ పిలుపు మేరకు నర్సంపేట నియోజకవర్గం, నల్లబెల్లి మండలం 75 వ బూత్ లో మండల అధ్యక్షులు తడుక వినయ్ ఆధ్వర్యంలో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొని బీజేపీ నాయకులతో కలిసి ఆయన పిచ్చి మొక్కలను తొలగించి,చీపురు పట్టి శుభ్రం చేశారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగాఉంచుకోవాలని,తద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని ఆయన సూచించారు.ప్రజలందరూ స్వచ్ఛతే సేవా కార్యక్రమంలో భాగస్వాములవ్వండి పిలుపునిచ్చారు.అనంతరం మాట్లాడుతూ ప్రధాని మోడీ భారతదేశ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారు.సబ్కా సాథ్ %-% సబ్కా వికాస్ అనే నినాదంతో దేశ ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పిస్తూ,గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి,పేదల సంక్షేమం, మహిళల సాధికారత, యువతకు అవకాశాలు, కృషి చేసి కృషివేత్తలకు మద్దతు %-% ప్రతి రంగంలో అపూర్వమైన మార్పులు తీసుకొచ్చారు. స్వచ్ఛ భారత్, డిజిటల్ ఇండియా, స్టార్టప్ ఇండియా, ఆయుష్మాన్ భారత్, మేక్ ఇన్ ఇండియా వంటి పథకాల ద్వారా భారతదేశాన్ని ప్రపంచంలో ముందంజలో నిలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శులు ఈర్ల నాగరాజు,గుగులోతు తిరుపతి,ఉపాధ్యక్షులు బత్తిని కుమారస్వామి గౌడ్, భూక్యా మైభూ,కోశాధికారి మురికి మనోహర్, కార్యదర్శి మర్రి నాగరాజు,యువ మోర్చా నాయకులు తిమ్మాపురం శివ, మండల నాయకులు ఊటుకూరి చిరంజీవి,ఓరుగంటి రాజు, ములుక రాజేష్,ఓదెల అశోక్,సమ్మయ్య, క్రాంతికుమార్, నాగపూరి సాగర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎల్ఐసి పరకాల శాఖ ఆధ్వర్యంలో క్లియా ఏజెంట్ల సమావేశం



**రేగొండ ప్రజాజ్యోతి సెప్టెంబర్ 19**ః భారతీయ జీవిత బీమా సంస్థ పరకాల శాఖ నేడు క్లియ ఏజెంట్ల సమావేశం నిర్వహించినారు.అనంతరం పరకాల భూపాలపల్లి బ్రాంచ్ ఏజెంట్లకు క్లియ కమిటీని నిర్ణయించగా బ్రాంచ్ ప్రధాన కార్యదర్శిగా వేములపల్లి కుమార్ స్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను ఎన్నుకున్నందుకు ఏజెంట్ల సమస్యలను పరిష్కరించడానికి నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో పరకాల,భూపాలపల్లి జిల్లా పలు మండలాలకు చెందిన ఏజెంట్లు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎదిర ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరం

**- మహిళల ఆరోగ్యమే ప్రధాన లక్ష్యం**



**వెంకటాపురం,సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి)** :కేంద్ర,ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వస్తనారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని ఎదిర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఇందులో భాగంగా మహిళలకు అసంక్రమిత వ్యాధులుకు సంబంధించి,చిన్నపిల్లలకు,స్వచ్ఛత హీ-సేవ స్వచ్ఛ ఉత్సవంలో భాగంగా ఆలుబాక,ఎదిర గ్రామపంచాయతీల సిబ్బందికి సంబంధిత వైద్య నిపుణులు వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి(ఐటీడీఏ)డాక్టర్ కోరం క్రాంతికుమార్,మాతా శిశువు సంరక్షణ వైద్యాధికారి భాస్కర్,పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రవితేజ,ఎంఎల్ హెచ్ పి మనోహర్,పి హెచ్ ఎన్ ఏకలక్ష్మి,హెచ్ఈఓ కోటిరెడ్డి,హెచ్విరామలక్ష్మి,సూపర్వైజర్వెంకటేశ్వరరావు,ఏఎన్ఎంలు,హెల్త్ అసిస్టెంట్స్,పంచాయతీ సెక్రటరీ శృతి,ఆశా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ఓటు చోరీ అరికట్టే కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు

**హసన్‌పర్తి, సెప్టెంబర్-19(ప్రజాజ్యోతి):** లోకసభ ప్రతిపక్ష నేత, జాతీయ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పిలుపు మేరకు నకిలీ ఓట్లను అరికట్టేందుకు చేపట్టిన "ఓటు చోరీ" కార్యక్రమంలో భాగంగా వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ ఆదేశాలపై హసన్‌పర్తి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వీర సుధాకర్ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని పలు బూత్‌లను సందర్శించారు. ఈ సందర్భంగా ఓటరు జాబితాలను శ్రద్ధగా పరిశీలించి నకిలీ ఓట్లను గుర్తించారు. గుర్తించిన నకిలీ ఓట్ల వివరాలను యూత్ కాంగ్రెస్ ప్రత్యేక యాప్‌లో నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గద్దం వరుణ్, వర్ధన్నపేట నియోజకవర్గ సోషల్ మీడియా సమన్వయకర్త జక్కుల రాహుల్, సంగాల నాగరాజు, చల్లా సుమంత్, సంగాల సుభాష్, జక్కుల ప్రశాంత్, సాయికిరణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## భూభారతి దరఖాస్తులను వారం రోజుల్లోగా పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్.**

**ఆర్డీవోలు, తహసీల్దార్లతో సమీక్షా సమావేశం**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 19, (ప్రజా జ్యోతి ):** భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులను నిర్వహించగా నిబంధనలను అనుసరించి ఆమోదయోగ్యమైన అన్ని దరఖాస్తులను వారం రోజుల్లోగా పరిష్కారానికి చర్యలు చేపట్టాలని రెవెన్యూ అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో రెవెన్యూ సదస్సులలో వచ్చిన భూభారతి దరఖాస్తులు, ఇప్పటివరకు పరిష్కరించిన వాటి సంఖ్య, ఇంకా పరిష్కారమయ్యే దరఖాస్తులు, 22( ఏ) కిందకు వచ్చే భూములు, సాదా బైనామా, ఫారెస్ట్ భూములు, శిఖం, అసైన్డ్ భూములు, తదితర రెవెన్యూ అంశాలపై హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, ఆర్డీవోలు, తహసీల్దార్లతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో మండలాల వారీగా భూభారతి దరఖాస్తులు, పరిష్కరించిన దరఖాస్తులు, ప్రభుత్వ భూములకు సంబంధించిన వివరాలను, సాదా బైనామా దరఖాస్తుల గురించి తహసీల్దార్లు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్ మాట్లాడుతూ భూభారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలన్నారు. జిల్లాలోని మండలాల పరిధిలో ఉన్న ప్రభుత్వ, చెరువు శిఖం, అసైన్డ్, తదితర ప్రభుత్వ భూముల వివరాలను అందజేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, తహసీల్దారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమం కోసం నిరంతర కృషి

**-రూ.4.7 కోట్ల సొసైటీ లావాదేవీలు-రూ.3.78 కోట్లు సభ్యులకు బోనస్ పంపిణీ**

**బ్యాంకు పరిధిలోని రైతులకు యూరియా కొరత లేదు ముల్కనూర్ సహకార గ్రామీణ బ్యాంక్ అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి**





**భీమదేవరపల్లి,సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి) :** రైతుల సంక్షేమం కోసం నిరంతర కృషి చేస్తున్నట్లు ములుకనూర్ సహకార గ్రామీణ బ్యాంక్ అధ్యక్షులు అలిరెడ్డి ప్రవీణ్ రెడ్డి అన్నారు. శుక్రవారం ముల్కనూర్ సహకార గ్రామీణ బ్యాంక్ పరిధిలోని పార్ బాయిల్డ్ మిల్లులో 69 వ, వార్షిక మహాసభను సొసైటీఅధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించినారు. ముందుగా వ్యవస్థాపక అధ్యక్షులు కీర్తిశేషులు కాశీ విశ్వనాథరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం బ్యాంకు మేనేజర్ జి.రాజమౌళి 69వ వార్ష నివేదికను చదివి సభ్యులకు వినిపించారు. ఈ సందర్భంగా బ్యాంకు అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ రూ. 4.7 లక్షలతో సొసైటీ లావాదేవులు జరుగుతున్నట్లు తెలిపారు. రూ.3. 75 కోట్లు బ్యాంకు సభ్యులకు దసరా కానుకగా బోనస్ రూపంలో అందించనున్నట్లు తెలిపారు. సన్న రకం వరి ధాన్యానికి క్వింటాలుకురూ.2 వందలు, దొడ్డు రకం వరి ధాన్యానికి రూ.100 రూపాయలు, రూ.3 వందలు పత్తికి బోనస్ రూపంలో సభ్యులకు ఇవ్వనున్నట్టు తెలిపారు. బ్యాంకు సభ్యుల 125 మంది పిల్లలకు రూ. 20 లక్షల స్కాలర్షిప్ క్రింద ఇవ్వడం జరిగిందన్నారు. ఏ కెవిఆర్ వృద్ధాప్య పెన్షన్ కింద 700 మంది బ్యాంకు సభ్యులకు రూ. 71 లక్ష ఇవ్వడం జరిగిందన్నారు. రెండు వందల ఎనిమిది మంది బ్యాంకు సభ్యులకు మృతి చెందగా దహన సంస్కారాల కొరకై రూ.33 లక్షలు మృతుల కుటుంబాలకు నగదు అందించడం జరిగిందన్నారు. నలుగురు సభ్యులకు రెండు లక్షల ప్రమాద బీమా అందించడం జరిగిందన్నారు. నేత్ర వైద్యానికై 150 మంది సభ్యులకు రూ.10 లక్షలు ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నారు. సకాలంలో అప్పులు చెల్లించిన సభ్యులకు మూడు శాతం వడ్డీ రాయితీతో కోటి 80 లక్షలు రూపాయలు పంపిణీ చేశామన్నారు.భవిష్యత్ కార్యాచరణ కింద జగన్నాథ్ పూర్, రత్నగిరి గ్రామాలలో గోదాములు నిర్మించనున్నట్లు తెలిపారు. బ్యాంకు పరిధిలోని రైతుల సౌకర్యార్థం 40 వేల యూరియాను అందించినట్లు తెలిపారు బ్యాంకు రైతులకు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పలు స్టాల్స్ కనువిందు చేశాయి. ఎలక్ట్రిక్ బైకులు రైతులకు వ్యవసాయ ట్రాక్టర్లు రైతులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో సహకార గ్రామీణ బ్యాంకు జిఎం మార్పాటి రామ్ రెడ్డి, ఉపాధ్యక్షులు గజ్జి వీరయ్య, ఏజీఎం పోలాద్రి సతీష్ రెడ్డి ,డైరెక్టర్లు కాశిరెడ్డి వసంత, కంది రవీందర్ రెడ్డి, అంబాల రాములు ఈర్ల మూగయ్య ,బేల కనకమ్మ, గనబోయిన శ్రీనివాస్, గూగుల్ బా ష ,చెవ్వల బుచ్చయ్య, గుర్రాల భాస్కర్ రెడ్డి, బొల్లంపల్లి కుమారస్వామి, మంద శ్రీనివాస్, బొల్లంపల్లి వీరారెడ్డి, కర్ర మహేందర్, సభ్యులు , సిబ్బంది పాల్గొన్నారు.

## పరకాలలో సేవా పక్వాడ



**పరకాల, సెప్టెంబర్ 19,(ప్రజా జ్యోతి):** భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని సేవా పక్వాడ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా పరకాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో చైతన్య మోడల్ హైటెక్ స్కూల్లో డ్రాయింగ్ వ్యాసరచన పోటీలు విద్యార్థుల చేత నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సేవా పక్వాడ్ పరకాల నియోజకవర్గ కన్వీనర్ కుక్కల విజయ్ కుమార్ మాట్లాడుతూ మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని వారు చేసిన సేవలు ఆపరేషన్ సింధూర్ స్వచ్ఛభారత్ 371 ఆర్టికల్ 11 సంవత్సరాల ప్రధానిగా ఆయన వికసిత్తు భారత్ లక్ష్యంగా పనిచేస్తూ దేశ విదేశాలు మన దేశం గర్వించదగ్గ నాయకుడుగా మన దేశాన్ని అభివృద్ధి పథం లో తీసుకెళ్లే ఇతర దేశాలతో పోటీపడి ముందు సాగుతూ మన దేశాన్ని మన సంస్కృతి సాంప్రదాయాన్ని ఆచరించే గొప్ప నాయకుడు దొరకడం మన అదృష్టం అని అన్నారు. ఈ కార్యక్రమంలో చైతన్య మోడల్ హైటెక్ స్కూల్ ప్రిన్సిపల్ వీణవంక రాజుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పరకాల పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్, జిల్లా ప్రధాన కార్యదర్శి జయంతి లాల్, పట్టణ ప్రధాన కార్యదర్శి సంఘ పురుషోత్తం, ఉపాధ్యక్షుడు మిడిదొడ్డి నరేష్ ఉపాధ్యక్షులు కుక్కల సునంద, కోశాధికారి పావుశెట్టి సునీత, మహిళా నాయకురాలు వెనిశెట్టి శారద తదితరులు పాల్గొన్నారు.

## మెట్ల బావుల సుందరీకరణ కోసం సమీక్ష.

**గత వైభవం కోసం కృషి చేస్తున్న కుడా చైర్మన్ ఇనగాల.**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 19, (ప్రజా జ్యోతి):** మన వరంగల్ లో శాశ్వత నీటి వనరులు లేనందున మెట్ల బావి, శృంగార బావి, అక్క చెల్లెల బావి, సవతుల బావి, ఎసన్న బావి, కోడికుట్ల బావి, గడియారం బావి, పీరిల బావి, కొత్తవాడ మెట్ల బావి, కరీమాబాద్ మెట్ల బావి, ఉర్సు దర్గా బావి, 1000 పిల్లర్ కోనేరు బావి, రైస్ మిల్లు వద్ద మెట్ల బావులను ఏర్పాటు చేసి వర్షపు నీటిని నిల్వ చేయడానికి మరియు వివిధ రకాలుగా వినియోగించారు. రాను రాను అవి వాటి వైభవాని కోల్పోతూ, నిరుపయోగంగా శిథిలావస్థకు చేరాయి. ఈ బావుల విషయంలో శ్రద్ధ వహించిన కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి శుక్రవారం రోజు కుడా సమావేశ మందిరంలో వైస్ చైర్మన్ చాహత్ బాజ్ పాయ్, పివో అజిత్ రెడ్డి, ఈఈ భీం రావులతో కలిసి హైదరాబాద్ డిసైన్ ఫోరం వారితో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి ప్రాజెక్ట్ రిపోర్ట్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా బావుల సుందరీకరణ కై చేపట్టాల్సిన ప్రణాళికలను సిద్ధం చేయాలని, పునరుద్ధరణ,సంరక్షణ మరియు అలంకరణ అంశాలను, సుందరీకరణలో భాగంగా చారిత్రక బావులను పునరుద్ధరించడంతో పాటు, వాటి చుట్టూ అందమైన గార్డెన్‌లు ఏర్పాటు చేయడం, కాంతిని అమర్చడం వంటివి ఏర్పాటు, బావుల చుట్టూ పచ్చదనాన్ని పెంచడం, వాటికి సులభంగా చేరుకునేలా మార్గాలు ఏర్పాటు చేయడం, బావి గోడలు, మెట్లను సరిచేయటం, వ్యర్థాలను తొలగించటం తదితర అంశాల పై చర్చించారు. త్వరితగతిన బావులను పునరుద్ధరించి పర్యటకంగా అభివృద్ధి చేసి పర్యాటకులకు వసతులను కల్పించాలని అన్నారు.

# బీసీలకు ప్రతి ఏడాది లక్ష కోట్ల
# బడ్జెట్ కేటాయింపు చేయాలి

- తెలంగాణ రాష్ట్రంలో భూమి లేని బీసీలకు 2 ఎకరాలను అధికారంలోకి వచ్చాక పంపిణీ చేస్తాం.
- తెలంగాణ రాజ్యాధికార పార్టీలో అన్ని కులాలకు సమూచిస్థానం ఇచ్చాం
- అగ్రవర్ణ పేదలకు ఇండ్లు కట్టి ఇస్తాం.
- విద్య ఉద్యోగాలలో జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్ ఇస్తాం
- తెలంగాణలోని అన్ని వర్గాలకు కార్పోరేట్ స్థాయిలో ఉచిత విద్య వైద్యం అందిస్తాం

తెలంగాణ రాజ్యాధికార వ్యవస్థాపక అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మీడియా సమావేశం



**హన్మకొండ 19 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి).** హన్మకొండలో తీన్మార్ మల్లన్న మీడియా సమావేశం హన్మకొండ హరిత కాకతీయలో తెలంగాణ రాజ్యాధికార వ్యవస్థాపక అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మీడియా సమావేశం నిర్వహించారు. పార్టీ ఏర్పాటు తర్వాత ఇదే తొలి మీడియా సమావేశమని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని కూడా నిర్వహించామని చెప్పారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్నప్పటికీ, కామారెడ్డి సభలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని మల్లన్న తీవ్ర విమర్శలు గుప్పించారు. తెలంగాణ జాతిపితగా ప్రొఫెసర్ జయశంకర్ సార్‌ను ప్రభుత్వం గుర్తించాలని, కొండా లక్ష్మణ్ బాపూజీకి భారత రత్న ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఇందుకోసం ప్రభుత్వం మీద ఒత్తిడి తెస్తామని స్పష్టం చేశారు.బీసీల అభివృద్ధికి ప్రతి సంవత్సరం లక్ష కోట్ల బడ్జెట్ కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ బీసీలను విస్మరించి మోసం చేసిందని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన తరువాత తెలంగాణలో భూమిలేని బీసీలకు రెండు ఎకరాలు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు.అలాగే తెలంగాణ రాజ్యాధికార పార్టీలో అన్ని కులాలకు సముచిత స్థానం కల్పించామని తెలిపారు. అగ్రవర్ణ పేదలకు ఇండ్లు కట్టి ఇస్తామని, విద్యా%-%ఉద్యోగాల్లో జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రకటించారు. రాష్ట్రంలోని అన్ని వర్గాలకు కార్పొరేట్ స్థాయి ఉచిత విద్య, వైద్యం అందించడం తమ పార్టీ లక్ష్యమని మల్లన్న స్పష్టం చేశారు.

# సురేఖమ్మ.. నువ్వు సల్లంగుండాలె!

- 20 బాధిత కుటుంబాలకు రూ. కోటి ఐదు లక్షలు అందజేసిన మంత్రి సురేఖ
- డెత్ గ్రాట్యూటీ సత్వరంగా ఇచ్చినందుకు మంత్రికి బాధిత కుటుంబీకుల కృతజ్ఞతలు



**వరంగల్, సెప్టెంబర్ 19(ప్రజాజ్యోతి):** స్టేట్ ఎండోమెంటు శాఖ పరిధిలోని పలువురికి డెత్ గ్రాట్యూటీ సత్వరంగా ఇప్పించినందుకు రాష్ట్ర మంత్రి కొండా సురేఖకి బాధిత కుటుంబీకులు ఆత్మీయ కృతజ్ఞతలు తెలిపారు. సురేఖమ్మ... నువ్వు సల్లంగుండాలె అంటూ భావోద్వేగ వచనాలతో ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర దేవాదాయ శాఖ పరిధిలో విధి నిర్వహణలో మరణించిన కుటుంబాలకు డెత్ గ్రాట్యూటీని శుక్రవారం రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అందజేశారు. అయితే, డెత్ గ్రాట్యూటీ ఇచ్చినందుకు దేవాదాయ శాఖ మంత్రి సురేఖకి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం తన పేషీలో 20 బాధిత కుటుంబాలకు రూ. కోటి ఐదు లక్షలు స్వయంగా ఇచ్చారు. విధి నిర్వహణలో చనిపోయిన ఆరుగురు ఎండోమెంటు ఉద్యోగుల కుటుంబాలకు, రీటైర్ అయిన ఉద్యోగులకు, ఉపనయనం బెనిఫిట్స్, ఎడ్యుకేషన్ లోన్ సంబంధిత సాయాలను అందజేశారు. అయితే, ఈ గ్రాట్యూటీ ప్రక్రియను వేగవంతం చేసి, తమకు గ్రాట్యూటీ ఫండ్ త్వరితగతిన వచ్చేందుకు సాయం చేసిన మంత్రి సురేఖకు బాధిత కుటుంబీకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ... ఎండోమెంటు ఉద్యోగులకు ఎటువంటి కష్టం వచ్చినా తాను ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసానిచ్చారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాల బాగోగులను మంత్రి సురేఖ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాధిత మహిళలు మంత్రితో తమ సమస్యలు చెప్పుకుంటూ వాపోయారు. డ్యూటీలో తమ భర్త చనిపోవడంతో తమ కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయని మంత్రి దృష్టికి పలువురు మహిళలు తీసుకొచ్చారు. అయితే, ఆర్థిక ఇబ్బంది ఉన్న మహిళలకు అండగా నిలిచేందుకు ఏదైనా మార్గాలను అన్వేషించి, తగు న్యాయం చేయాలని ఎండోమెంటు ఉన్నతాధికారులను ఆదేశించారు. మన దేవాదాయ శాఖ కోసం సేవలు అందిస్తున్న క్రమంలో మరణించిన వారి కుటుంబాలకు కేవలం గ్రాట్యూటీ ఇచ్చి సరిపెట్టొద్దని, ఎక్కడ... ఏ విధంగా సాధ్యమైనా మన బాధ్యతగా సాయం చేయాల్సిన అవసరం ఉందని మంత్రి సురేఖ గుర్తు చేశారు. మంత్రి సురేఖ స్పందనకు బాధిత మహిళలు కన్నీరు పెడుతూ భావోద్వేగానికి గురయ్యారు. వారిని మంత్రి సురేఖ ఓదార్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, అడిషనల్ కమిషనర్ కృష్ణవేణి, వెంకటేశ్, రామకృష్ణరావు, పీఎస్ సోమరాజు, ఓఎస్డీ సుమంత్ తదితరులు పాల్గొన్నారు.


# చల్లా పరామర్శ...



**పరకాల, సెప్టెంబర్ 19,(ప్రజా జ్యోతి):** నడికూడ మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన కౌనారి రఘువీరా రెడ్డి అనారోగ్యంతో మృతిచెందగా పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి వారి కుటంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు అదేవిధంగా గ్రామంలో కొద్ది రోజులక్రితం మరణించిన పోగు సారయ్య (భగవంతుడు) కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పరామర్శించి.మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని కుటుంబసభ్యులకు భరోసానిచ్చారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన మండల బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

## బల్దియా భవనంలోని
# పిఆర్ఓ రూమ్ దుస్థితి

**రేనోవేషన్ పేరిట బల్దియా భవనంలో చేసినా పనులు ఏమిటి**
**పిఆర్ఓ రూమ్ లో పైనుంచి పడుతున్న సీలింగ్.**
**అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతున్న పిఆర్ఓ ఛాంబర్.**
**ఇలా పలు సమస్యలున్న ఏమీ చేయలేని పరిస్థితి**



**హన్మకొండ 19 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి).** రిహన్మకొండ బల్దియా భవనంలోని పిఆర్ఓ ఛాంబర్‌లో పరిస్థితి రోజు రోజుకి దారుణంగా మారుతోంది. రీనోవేషన్ పేరిట కోట్ల రూపాయల పనులు జరిగినా, వాస్తవంగా పిఆర్ఓ రూమ్ పరిస్థితి అధ్వాన్నంగా ఉందని తెలుస్తోంది.సీలింగ్ నుంచి ముక్కలు రాలిపడుతుండగా, గోడలు నీరుమగ్గి చెదిరిపోతున్నాయి. గోడలకు షార్ట్ అవుతుందన్న హెచ్చరిక నోటీసులు అతికించాల్సిన స్థితి ఏర్పడింది. బాత్రూం వాడుకోవడానికి ఇబ్బందిగా ఉండటమే కాకుండా, ప్రతిరోజూ పని చేయడానికి వచ్చే సిబ్బందికి ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి.ఏం చేయలేని స్థితిలో డిపిఆర్ఓ కుర్చీ పొజిషన్ మార్చుకుని కూర్చోవాల్సి వస్తోంది. అధికారులు నిర్లక్ష్యం కారణంగా పిఆర్ఓ రూమ్ అద్దం పట్టేలా మారిందని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# గ్రామ గ్రామాన నాణ్యమైన విత్తనం

**నడికూడ, సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి ):** ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తల బృందం గ్రామ గ్రామాన నాణ్యమైన విత్తనం అనే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నడికుడ మండలంలో నీ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం వరంగల్ ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ వెంకన్న డాక్టర్. కృష్ణ, శాస్త్రవేతలు. డాక్టర్ భార్గవి, డాక్టర్. పద్మజ బృందం వ్యవసాయ పంటలను నడికుడ మండలంలోని ముస్త్యాలపల్లి మరియు నడికుడ గ్రామాలను క్షేత్రస్థాయిలో సందర్శించడం జరిగింది. అనంతరం రైతులకి వరి మరియు కంది పంటల లో విత్తనోత్పత్తి చేపట్టవలసిన మెలకువలు సేంద్రియ ఎరువుల వాడకం పెంచుకుని, యూరియా వాడకాన్ని తగ్గించాల్సిందిగా రైతుల కి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి పోరిక.జైసింగ్, వ్యవసాయ విస్తరణ అధికారులు



జనగం ప్రదీప్, సూత్రపు గోపీనాథ్ రైతులు పాల్గొనడం జరిగింది.

## మెరుగైన వైద్య సేవలందించాలి : ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్ కుమార్

**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి) :** నిరుపేదలకు వైద్య సేవలు అందించడం పట్ల డాక్టర్ లు బాధ్యత యుతంగా వ్యవహరించాలని ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. శుక్రవారం ఓబుల్ కేశవాపూర్ పీహెచ్సి ని ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్ కుమార్ ఆకస్మిక తనికి చేసి డ్యూటీ డాక్టర్ ల రిజిస్టర్, ఒపీ, ఇన్ పేషంట్ తదితర రిజిస్టర్ లను పరిశీలించారు. స్వస్థ నారీ సశక్తి పరివార్ అభియాన్ ప్రోగ్రామ్ లో భాగంగా పిహెచ్సీ లో ప్రముఖ డెంటల్ డాక్టర్ చే స్పెషాలిటీ రోజు నిర్వహిస్తున్న క్లినిక్ ని ఇంచార్జ్ కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఎన్ఎస్ పిఏ స్పెషాలిటీ ఓపీ సేవలు ప్రతీ గ్రామంలో అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్ సర్వీసెస్ గురంచి ఓపి, ఇన్ పేషెంట్స్ ని అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీవో ని ఎస్ఎన్ ఎస్ పిఏ సేవలు గురంచి గ్రామ ప్రజలకి తెలియజేయాలని సూచించారు. ఇన్ పేషెంట్స్, ఏఎన్సి కేసులతో



మాట్లాడి పిహెచ్సి లో అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. పీహెచ్సి ఆవరణ అంత పరిశుభ్రం గా ఉండాలన్నారు. ఈ కార్యక్రమం లో డిఎం హెచ్ఓ మల్లికార్జున రావు, డ్యూటీ డాక్టర్ లు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు సకాలంలో పూర్తి చేసుకోవాలి

**- ఎంపిడిఓ శంకర్ నాయక్, ఎంపీఓ శేషు**

**పర్వతగిరి, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి) :** మండలం లోని కల్లెడ గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణాలను మండలం పరిపాలన ప్రత్యేక అధికారి, ఎంపీడీవో శంకర నాయక్ , ఎంపీఓ శేషు లతో కలిసి పరిశీలించారు. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు ఆకారపు పద్మ ఇంటిని పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇండ్లను కట్టాలని మేస్త్రీలకు ఇంటి



కట్టడాలకు సంబంధించిన సలహాలు సూచనలు చేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మాధవ్ లు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముదురకోల రమేష్ ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు మాసాడి రాజేశ్వరరావు, వడ్లకొండ రమేష్, ఆకారపు రాములు,నక్కరాజు, బాల్య ఎర్రప్ప ముంజాల రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ బాల్య సాయిలు లతో తదితరులు పాల్గొన్నారు.

## జెసిబిని తరలిస్తున్న కంటైనర్ లారీ బోల్తా

**- తృటిలో తప్పిన ప్రమాదం**

**వాజేడు, సెప్టెంబర్ 19, (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వాజేడు మండలంలోని పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలోగల టేకులగూడెం గ్రామ శివారులో శుక్రవారం మధ్యాహ్నం ఘోర ప్రమాదం తప్పింది. 163వ జాతీయ రహదారిపై బీరమయ్య గుట్టల మొదటి మలుపు వద్ద జెసిబిని తరలిస్తున్న కంటైనర్ లారీ అదుపుతప్పి రోడ్డు పక్కకు ఉన్న పొదల్లోకి దూసుకుపోయింది. అదృష్టవశాత్తు కంటైనర్ లో ఉన్న జెసిబి సిబ్బంది అప్రమత్తంగా కిందకు దూకడంతో స్వల్ప గాయాలతో తప్పించుకున్నారు. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం లారీ బ్రేకులు ఫెయిల్ కావడంతో నియంత్రణ కోల్పోయి రహదారి నుంచి సుమారు 30 అడుగుల దూరం వరకు దూసుకుపోయి ఉండొచ్చని తెలిపారు. పొదలు, చెట్లు అడ్డుగా ఉండడంతో వాహనం ఆగిపోయింది. ఈ ఘటనకు



సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఆర్ఓబి పనుల పర్యవేక్షణలో ఎమ్మెల్యే నాయిని

**రెండో వంతెన నిర్మాణ పనులకు వేగం చేకూర్చాలని అధికారులకు సూచన.**

**పాత వంతెనకు 59 లక్షల రూపాయల నిధుల మంజూరు.**

**మరమ్మత్తు పనులను స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే.**



**హన్మకొండ 19 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి).** కాజీపేటలో రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబి) పనులు వేగంగా సాగుతున్నాయి. మౌలిక సదుపాయాల అభివృద్ధి దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా జరుగుతున్న ఈ నిర్మాణ పనులను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాజీపేట ఆర్ఓబి కింద ఇప్పటికే మొదటి వంతెన పనులు పూర్తికాగా, రెండో వంతెన నిర్మాణం కొంతమేర పురోగమించిందని తెలిపారు. రైల్వే అధికార్ల సూచనల మేరకు ఇనుప వంతెన నిర్మాణం చేపట్టామని తెలిపారు.ప్రజలకు రవాణా సౌకర్యాలు కల్పించేందుకు, ట్రాఫిక్‌ను తగ్గించేందుకు రెండో వంతెన పనులను వేగవంతం చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పనుల్లో ఎటువంటి ఆలస్యం జరుగకుండా చూడాలని, అనవసరమైన జాప్యాలను నివారించాలన్నారు.ఇదిలా ఉండగా, పాత వంతెన మరమ్మత్తు పనుల నిమిత్తం ప్రభుత్వం రూ.59 లక్షల నిధులను మంజూరు చేసింది. ఈ నిధులను సమర్థవంతంగా వినియోగించుకుని, వంతెనను మరింత సురక్షితంగా, వినియోగయోగ్యంగా మార్చాలని సంబంధిత ఇంజినీరింగ్ శాఖ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన స్థానిక ప్రజలు, సాంకేతిక అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పాత వంతెన వద్ద మరమ్మత్తు పనుల స్థితిగతులను పరిశీలించారు. పలు సూచనలు చేశారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పని చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపరాదు

**డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేసిన సీఐ పులి రమేష్, ఎస్సై ఏ. ప్రవీణ్ కుమార్.**




**ఎల్కతుర్తి సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని నేషనల్ హైవే రోడ్డు వద్ద ఎల్కతుర్తి పోలీస్ సిఐ పులి రమేష్ ఎస్ ఐ అక్కెనపల్లి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో సరైన వాహన పత్రాలు లేని వాహనదారులకు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేసి వాహనదారులు తగు పత్రాలు హెల్మెట్ ధరించి ట్రాఫిక్ రూల్స్ పాటించాలని తద్వారా వాహన ప్రమాదాలు జరగకుండా నివారించ వచ్చని వాహనదారులు తమ గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుకునేందుకు రోడ్డు భద్రత సూచనలు పాటించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరేందుకు అనుకూలంగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ విటల్ రావు, కానిస్టేబుల్ భాస్కర్ రెడ్డి, కానిస్టేబుల్ గణేష్, కానిస్టేబుల్ తిరుపతి, పాల్గొన్నారు.

# ఈనెల 22 నుండి ఓపెన్ ఎస్సెస్సీ ఇంటర్ పరీక్షలు

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లాలో ఈనెల 22వ తేదీ నుండి 28 వరకు జరిగే ఓపెన్ ఎస్సెస్సీ,ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని ములుగు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సిహెచ్ మహేందర్ జీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ తన చాంబర్ నుండి విద్యా శాఖ సంబంధిత శాఖల అధికారులతో పరీక్షల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లా కేంద్రంలోని మోడల్ స్కూల్ బండారుపల్లిలో పరీక్షా కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని,10వ తరగతికి సంబంధించి సెంటర్ లో 60 మంది విద్యారులు,ఇంటర్ కు సంబంధించి సెంటర్ లో 106మంది అభ్యర్థులు పరీక్ష రాస్తున్నారని తెలిపారు. పరీక్షలు ఉదయం 9:30 నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుండి 5 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. పరీక్షా కేంద్రం వద్ద త్రాగు నీరు,మరుగుదొడ్లు,విద్యుత్ సదుపాయం ఏర్పాటు చేయాలన్నారు.పరీక్షా కేంద్రం దగ్గరలో ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసి వేయించాలన్నారు.పరీక్షల్లో ఎలాంటి కాపీ జరగకుండా బందోబస్తు చర్యలు తీసుకోవాలన్నారు.పరీక్షల నిర్వహణకు ఎగ్జామ్ చీఫ్ సూపరింటెండెంట్లు,ఇన్విజి లేటర్లకు శిక్షణ ఏర్పాటు చేయాలన్నారు.అభ్యర్థులను పరీక్షా కేంద్రాలకు చేరవేసేందుకు ఆర్టీసీ బస్సులు సిద్ధంగాఉండాలని 9 గంటల లోపు అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని అన్నారు. అభ్యర్థులు వారి హాల్ టికెట్లు ఆన్ లైన్ లో డౌన్ లోడ్ చేసుకోవాలన్నారు. పరీక్ష జరిగిన సమయంలో ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకు రాకుడదని,పరీక్షలు పూర్తయ్యే వరకు పోలీస్ గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల దగ్గర ఆశా వర్కర్లు,ఏఎన్ఎంలు మెడికల్ కిట్స్ తో అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలన్నారు. ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేలా రెవెన్యూ,విద్యా,వైద్య, పోలీసు శాఖ అధికారులు తగుచర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సమావేశంలో జిల్లా విద్యాశాఖ నుండి జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి,అదనపు కమిషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ జయదేవ్,పోలీస్ శాఖ నుండి ములుగు సిఐ సురేష్,జిల్లా పౌర సంబంధాల అధికారి రఫీక్, తపాలా శాఖ నుండి, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ నుండి,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ నుండి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ అభియాన్ కార్యక్రమం

**జనగామ (కొడకండ్ల) సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి) :**

ఐసిడిఎస్ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న పోషణ మాసం కార్యక్రమంలో బాగంగా మండలంలోని రామవరం గ్రామంలో 4వ అంగన్వాడీ సెంటర్ లో శుక్రవారం పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా ఆకు కూరలు, పిండి వంటలు తీంటామని ప్రతిజ్ఞ చేసారు, తల్లిదండ్రులే దోషను ఆకు కూరలు ఎలా వండాలో నేర్పించారు. ఈ .కార్యక్రమం లో అంగన్వాడీ కార్యకర్త బాల్నె రేణుక , విధ్యార్థుల తల్లీ తండ్రులు, గర్భిణీ స్త్రీలు, కిషోర బాలికలు పాల్గొన్నారు.



# ఖిలా వరంగల్ మండలం నూతన తహసిల్దార్ గా మహమ్మద్ ఇక్బాల్



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 19(ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలం నూతన తహసీల్దార్ గా మహమ్మద్ ఇక్బాల్ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం బదిలీ ఉత్తర్వులు వెలువరించారు. ఇక్బాల్ ప్రస్తుతం వరంగల్ మండల తహసిల్దార్గా విధులు నిర్వహిస్తున్నారు. కాగా గతంలో ఖిలా వరంగల్ మండల తహసిల్దార్ గా పనిచేసిన బండి నాగేశ్వరరావుపై ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయన్న ఆరోపణల నేపథ్యంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించి, అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. అనంతరం ఖిలా వరంగల్ ఇంచార్జి తహశీల్దార్ గా ఉన్న శ్రీకాంత్ వచ్చారు. ప్రస్తుతం బదిలీ లో భాగంగా వారు వరంగల్ మండలం తహశీల్దార్ గా బదిలీ అయ్యారు. కాగా ఇక్బాల్ బదిలీ సందర్భంగా సహచర సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఖిలా వరంగల్ మండల పరిధిలోనూ ఆయన ఎంతో సమర్థవంతంగా ప్రజా సేవలు అందిస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

# మెడికల్ షాప్ యజమానుల మాయజాలం..

## అధికారుల పర్యవేక్షణ కొరవడి..

**- డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండానే మెడిసిన్ అమ్మకాలు నో రూల్స్.. ఓన్లీ సేల్స్..!**

**- మందుల షాపుల్లో కానరాని ఫార్మసిస్టులు..?.**


**- ఔషధ నియంత్రణ అధికారులకు ముడుపులు అందినట్టేనా.**



**పర్వతగిరి, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):** మీకు కడుపునొప్పి వస్తోందా... తల తిరిగి పోతుందా... నిద్రపట్టడం లేదా.. మందులు తెచ్చుకునేదెలా అని ఆందోళన చెందుతున్నా రా..? అందుకు మీరేం హైరానా పడాల్సిన పనిలేదు మీకు ఏ మందులు కావాలంటే మందులు ఇట్టే మెడికల్ దుకాణంలో దొరుకుతాయి. డాక్టర్ రిసిప్ట్, లేకపోయినా సరే మీకు అవసరమైన మందులను ఇచ్చేస్తున్నారు. పైగా మీకున్న సమస్యను మెడికల్ దుకాణం సిబ్బందికి చెబితే చాలు ఏ మందులు వేసుకోవాలో రోజుకు ఎన్ని వేసుకోవాలో కూడా వారే చెప్పేస్తారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండల వ్యాప్తంగా కొన్ని మెడికల్ దుకాణాలలో యథేచ్ఛగా సాగుతోంది దందా..ఔషధ నియంత్రణ అధికారులు తనిఖీలు నిర్వహించకపోవడం ఈ నేపథ్యంలో మెడికల్ షాపు వైద్యం ఎంత వరకు నయమో ఓసారిగమనిద్దాం... నిజానికి ఏ మందులకైనా డాక్టర్ ప్రిస్క్రిప్షన్ ఇస్తేనే మెడికల్ షాపుల నిర్వాహకులు మందులను ఇవ్వాలి. ఈ నిబంధనను కోన్ని మెడికల్ షాపు నిర్వాహకులు పాటిస్తున్న దాఖలాలు లేవు. రోగి కానీ, అతని తాలూకా వ్యక్తిగాని వచ్చి ఫలానా మందులు కావాలంటే రిసిప్ట్ లేకున్నా ఇచ్చేస్తున్నారు. ముఖ్యంగా కార్డియాలజీ, సైకియాట్రి, న్యూరాలజీ, బ్రెయిన్ స్ట్రోక్, అబార్షన్, డయాబెటిక్, బీపీలకు సంబందించి రోగ తీవ్రత, వయసును బట్టి డాక్టర్లు డోసులను నిర్ణయిస్తారు. రిసిప్ట్ పై డాక్టర్ ఎన్ని మందులు రాశారో ఆ మేరకే ఇవ్వాలి. ఆ తర్వాత రోగి మరోసారి వచ్చి వాటిని కావాలని అడిగితే ఇవ్వకూడదు. కాలపరిమితి దాటిన మందులు, నకిలీ మందుల విక్రయాలు కూడా జోరుగా సాగుతున్నాయని మండలంలో ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అలాగే రోగి అడిగిన మందు లేకపోతే దానికి బదులుగా జనరిక్ మందులు లేదా మరో కంపెనీకి చెందిన మందులను నిర్వాహకులు అంటగడుతున్నారు. కానీ ఎలాంటి అవగాహన లేనివారు మందుల షాపులు నిర్లక్ష్యం నిర్వహిస్తున్నారని ఆరోపణలు ఎక్కువగా ఉన్నాయి.ఇకనైనా అధికారులు దృష్టి సారించి తనిఖీలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందిఅని ప్రజలు గుసగుసలు ఆడుతున్నారు. అలాగే మండల వ్యాప్తంగా విచ్చలవిడిగా కోందరు ఆర్ఎంపీ డాక్టర్లు వారే మెడికల్ షాపులు నిర్వహిస్తూ ఏమీ తెలియని అమాయకుల నుండి కాసులు గుంజుతు మూడు పువ్వులు ఆరు కాయలుగా వారి వ్యాపారాలు హ్యాపీగా కొనసాగుతూనే ఉన్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు.మండల వ్యాప్తంగా ఇరవై కి పైగా మెడికల్ షాపులు ఉండగా సగానికి పైగా అనాధికారికంగా వేరే వారి బీఫార్మసీ సర్టిఫికెట్ లను వాడుకుంటూ వారికి నెల నెల అద్దె రూపంలో డబ్బులు చెల్లిస్తూ ఎలాంటి అవగాహన లేని వారితో మందుల దుకాణాలను నడిపిస్తున్నారని,జనరిక్ మందులను కూడా యంఆర్పి రేట్లకు అమ్ముతూ అధిక లాభాలు పొందుతున్నారనికొందరు అధికారుల తనిఖీలను తప్పించుకోవడానికి యజమానులతో కుమ్మకై, అవకతవకలకు పాల్పడుతున్నారనేది ప్రధాన ఆరోపణ...కాగా వీటిలో చాలా వరకు కనీస పారదర్శకత లేకుండానే మెడికల్ షాపు లు నడుస్తున్నట్లు తెలుస్తోంది...



నిబంధనల ప్రకారం ప్రతి మందుల షాపులో ఫార్మసిస్ట్ పర్యవేక్షణలో మందుల విక్రయాలు జరగాల్సి ఉన్నప్పటికీ.. ఈ నిబంధన పర్వతగిరి మండల వ్యాప్తంగా కోన్ని మెడికల్ షాపులలో అమలు కావడం లేదు. అమ్మకపు బిల్లులు ఇవ్వకపోవడం, ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు పదార్థాలు, ఇంజెక్షన్లు గ్లుకోజ్ బాటిల్లు విక్రయించడం సరైన రికార్డుల నిర్వహణ లేకపోవడం, కంప్యూటర్లు వాడకపోవడం తీసుకున్న మందులకు బిల్లులు ఇవ్వకపోవడం వంటివి సర్వసాధారణంగా మారాయి. ఇప్పటికైనా సంబంధిత జిల్లా డ్రగ్ కంట్రోల్ అధికారులు మెడికల్ షాపులపై తనిఖీలు నిర్వహించి నిబంధనలకు విరుద్ధంగా ఫార్మసిస్టులు లేకుండా ఆర్ఎంపీలు నడిపించే మందుల షాపులను సీజ్ చేయాలని స్థానికులు కోరుకుంటున్నారు.



## అంధకారంలో బూరుగూడెం గ్రామం

**పలిమెల సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):** పలిమెల మండలం బూరుగూడెం గ్రామంలో వీధి దీపాలు లేక వీధులన్నీ అంధకారం గా అయిపోయాయి. గ్రామ ప్రజలు తెలిపిన సమాచారం ప్రకారం గత కొన్ని రోజులుగా గ్రామంలో వీధి దీపాలు లేక సాయంత్రం అయిందంటే రోడ్డు ఎక్కాలంటే భయభ్రాంతులకు గురవుతున్నామని, చిన్నపిల్లలైతే సాయంకాలం అయిందంటే గడప దాట లేని పరిస్థితి నెలకొందని గ్రామంలోకి ఎవరు వస్తున్నారు ఎవరు వెళ్తున్నారు తెలియలేని పరిస్థితి నెలకొందని అన్నారు ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు స్పందించి వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుచున్నారు.



## స్వదేశానికి వచ్చిన మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్యను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు

**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి) :** మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య అమెరికా పర్యటన ముగించుకొని స్వదేశానికి వచ్చిన సందర్భంగా శుక్రవారం జనగామ బిఆర్ఎస్ నాయకులు పొన్నాల లక్ష్మయ్యను జూబ్లీహిల్స్ లోని తన నివాసం లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ధర్మపురి శ్రీనివాస్, మైనార్టీ నాయకులు ఎండి. మాజిద్. దానం పల్లి మాజీ సర్పంచ్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు బుడిగే గురువయ్య గౌడ్, నాగమల్ల శ్రీనివాస్, సుల్తాన్ గోవిందరెడ్డి, రఘు ఠాగూర్, కూరపాటి మధు, సొద మహేష్, ఎండి ఫయాజ్, మదూర్ రాజు పాల్గొన్నారు.



## దేవిక కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన పూర్వ విద్యార్థులు

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్(ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం నర్సాపూర్ జడ్పీ హై స్కూల్ 2005 – 2006 ఎస్సెస్సీ బ్యాచ్ కు చెందిన పర్వతాల దేవిక సంగం మండలంలో ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న తోటి పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు తోటి విద్యార్థిని పర్వతాల దేవిక అత్తవారింటికి వెళ్ళి వారి కుటుంబానికి రూ.24,500 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తోటి పూర్వ విద్యార్థులు ఎండి. ముంతాజ్ బేగం,కె.రమ, ఎస్.భాగ్యలక్ష్మి సిహెచ్. నాగరాణి,రాజేశ్వరి కె.దీపిక ఎం.స్రవంతి కె.నిరోష,ఎం.రమాదేవి,బి. సుమలత,ఎన్.అనురాధ,పి. రాధిక,జి.చైతన్య,ఎ.అఖిల, బి.స్వప్న,పి.రవీందర్,పి.సుధీర్ రెడ్డి, బి.ప్రమోద్,ఎం.శ్రీనివాస్, ఆర్.బిక్షపతి ,సిహెచ్. శ్రీకాంత్, ఎ.తిరుపతి,జె.అనిల్ కుమార్, సిహెచ్. బిక్షపతి,ఎస్.శ్రీనివాస్, ఎ.రమేష్,వి.నరహరి,ఎ.పూర్ణచందర్,గుగ్రం సుమన్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్ఎస్ఎస్ వారిచే ఏడు రోజుల ప్రత్యేక ప్రోగ్రాం

**దామెర, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):** హనుమకొండ ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాల వారిచే ఏడు రోజుల ప్రత్యేక ప్రోగ్రాం నిర్వహించనున్నారు. దామెర మండలం జిల్లా పరిషత్ పాఠశాలలో నేటి నుండి 26వ తేదీ వరకు ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేయనున్నట్లు ప్రోగ్రాం ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ప్రత్యేక ఆహ్వానితులుగా ప్రభుత్వ ఒకేషనల్ కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీధర్, చీఫ్ గెస్ట్ గా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ నారాయణ, గెస్ట్ ఆఫ్ హానర్ డిఐఈఓ గోపాల్, తహసీల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి, తదితరులు రానున్నట్లు ప్రోగ్రాం ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## బోయి భీమన్న కవి జయంతి చాలు ఘనంగా నిర్వహించారు

**పాలకుర్తి సెప్టెంబర్ 19 / ప్రజా జ్యోతి /** మండలంలోని బొమ్మెర గ్రామంలో పోతన సాహిత్య కళావేదిక ఆధ్వర్యం లో పద్మశ్రీ అవార్డు గ్రహీత కళా ప్రపూర్ణ బోయి భీమన్న జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమానికి పోతన సాహిత్య కళావేదిక అధ్యక్ష కార్యదర్శులు మాన్యపు భుజే%శీ%దర్, దేవసాని ఉపేందర్, బమ్మెర దేవస్థాన మాజీ చైర్మన్ పెందోట వెంకటాచారి, రజక సంఘం రాష్ట్ర నాయకులు మాదరాజు యాకయ్య పాల్గొని మాట్లా డుతూ బోయి భీమన్న రచించిన గేయం జయ జయహే అంబేద్కర దళితులకు జాతీయ గేయంఐ నేటికీ ఊరూరా ప్రార్థన గీతంగా కొనసాగుతుందని, బోయి భీమన్న కళా ప్రపూర్ణ, పద్మశ్రీ, కేంద్ర సాహిత్య అవార్డు, పద్మభూషణ్, తెలుగు విశ్వవిద్యాలయం సాహిత్య పురస్కారం పొందారని తెలిపారు . ఈ కార్యక్రమంలో మాదరాజు భాస్కర్, కొత్తూజు మహేష్, మాదరాజ్ అశోక్, అరుణ్, భద్రి, మల్లయ్య, నవీన్, కిరణ్,సునీల్, తదితరులు పాల్గొన్నారు.



## స్వచ్ఛతే సేవా కార్యక్రమంలో భాగస్వాములు కండి

**బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.**

**నల్లబెల్లి /సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి):** నర్సంపేట నియోజకవర్గం, నల్లబెల్లి మండలం 75వ బూత్‌లో కేంద్రప్రభుత్వం ప్రకటించిన 'సేవాపక్షం' కార్యక్రమం లో భాగంగా శుక్రవారం స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పిచ్చిమొక్కలు తొలగించి, చీపురు పట్టి గ్రామ పరిసరాలను శుభ్రపరిచారు. ప్రజలు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనాన్ని సాగించవచ్చని పిలుపునిచ్చారు. స్వచ్ఛతే సేవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. ప్రధాని నరేంద్ర మోడి జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన దేశ అభివృద్ధి కోసం పగలు-రాత్రులు కృషి చేస్తున్నారని రాణా ప్రతాప్ రెడ్డి వ్యాఖ్యానించారు. సబ్కా సాథ్ %-% సబ్కా వికాస్ నినాదంతో గ్రామీణాభివృద్ధి, పేదల సంక్షేమం, మహిళా సాధికారత, యువతకు అవకాశాలు, కృషి చేసిన కృషివేత్తలకు మద్దతు వంటి పలుక్షేత్రాల్లో అపూర్వమైన మార్పులు తీసుకువచ్చారని ఆయన అన్నారు. స్వచ్ఛ భారత్, డిజిటల్ ఇండియా, స్టార్టప్ ఇండియా, ఆయుష్మాన్ భారత్, మేక్ ఇన్ ఇండియా వంటి పథకాల ద్వారా భారతదేశం ప్రపంచంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు ఈర్ల నాగరాజు, గుగులోతు తిరుపతి, ఉపాధ్యక్షులు బత్తిని కుమారస్వామి గౌడ్, భూక్యా మైభూ, కోశాధికారి మురికి మనోహర్, కార్యదర్శి మద్ది నాగరాజు, యువ మోర్చా నాయకులు తిమ్మాపురం శివ, మండల నాయకులు ఊటుకూరి చిరంజీవి, ఓరుగంటి రాజు, ములుక రాజేష్, ఓదెల అశోక్, సమ్మయ్య, క్రాంతికుమార్, నాగపూరి సాగర్ తదితర పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## పోలీసుల ఉన్నతాదికారులతో భేటీ అయిన దసరా ఉత్సవ కమిటీ




**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):** నగరంలోని ఉర్సు కరీమాబాద్ దసరా ఉత్సవ కమిటీ సభ్యులు శుక్రవారం వరంగల్ డిసిపి సలీమా మరియు ఇతర పోలీసు ఉన్నతాధికారులతో పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాల విజయవంతానికి చేయవలసిన ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. దసరా ఉత్సవానికి ముఖ్య అతిథులు వచ్చే దారులలో గట్టి బందో బస్తు ఏర్పాటు చేయాలని నిర్ణయం చేశారు. సద్దుల బతుకమ్మ, దసరా రోజున సీసీ కెమెరాల నిఘా పటిష్టవంతంగా ఉండాలని సూచించారు. ఉత్సవాలకు ఎటువంటి ఆటంకం కలుగకుండా బారికేడ్లను వాటికి జాలిలను ఏర్పాటు చేయాలని నిర్ణయం చేయనైనది. ఉత్సవాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. ఉత్సవాలలో విద్యుత్ దీపాలు మరియు సౌండ్ సిస్టమ్ వీలైనంత ఎక్కువగా ఉండాలని కోరారు. ఉత్సవాలలో భారీ ఎత్తున బాణాసంచా పేలుస్తారు.ఆ సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అగ్నిమాపక దళం వారిని కోరారు. వాహనాల పార్కింగ్ ఏర్పాటుకు తగిన ప్రదేశాలు ఏర్పరుచుకుని సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఉత్సవాల రోజు ఈవ్ టీజింగ్ జరుగకుండా షీ టీమ్స్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఉత్సవాల నిర్వహణ కొరకు అన్ని విభాగాల వారిని సమన్వయ పరుచుకుని ఉత్సవాలను విజయవంతం చేస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీపీ సలీమా, అడిషనల్ డీసీపీ రాయల ప్రభాకర్, ఏఎస్పీ శుభం ప్రకాశ్, వరంగల్ ఆర్డీవో, విద్యుత్ ఏడిఈ, ట్రాఫిక్ ఏసిపి, సిఐలు, ఆర్ అండ్ బి శాఖ, మున్సిపల్ అధికారులు, మిల్స్ కాలని ఇన్స్పెక్టర్ బొల్లం రమేష్, ఎస్సైలు సురేష్, శ్రవణ్ మరియు దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షులు నాగపురి సంజయ్ బాబు, ప్రధాన కార్యదర్శి మేడిది మధుసూదన్, కోశాధికారి మండా వెంకన్నగౌడ్, సహాయ కోశాధికారి వెలిదే శివమూర్తి, ఉపాధ్యక్షులు గోనె రాంప్రసాద్, నాగపురి రంజిత్ గౌడ్, దామరకొండ వెంకన్న, కార్యదర్శి బజ్జూరి వాసు తదితరులు పాల్గొన్నారు..

## బీసీ నాయకులు డాక్టర్ కల్నల్ బిక్షపతి ని అభినందించిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి) :** బీసీ నాయకుడు డాక్టర్ కల్నల్ బిక్షపతిని ఎమ్మెల్సీ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకుడు తీన్మార్ మల్లన్న అభినందించారు. శుక్రవారం తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ సుధగాని హరిశంకర్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్, రాష్ట్ర కమిటీ సభ్యులు మొదటిసారి జనగామ జిల్లాలో పర్యటించిన సందర్భంగా కమిటీ సభ్యులందరినీ చెరుకూరి మౌనిక యాదవ్, మంద దిలీప్ కుమార్, చిర్ర వీరాస్వామి, వల్లాల భానుచందర్, ముక్క విష్ణు, తదితరులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం జనగామ జిల్లాలోని బీసీ నాయకులతో చర్చించడం జరిగింది. ఇట్టి చర్చలో భాగంగా బీసీ నాయకులు డాక్టర్ కల్నల్ బిక్షపతి ని తీన్మార్ మల్లన్న అభినందించారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## “తల్లిదండ్రులు లేని పిల్లలు”కు నూతన దుస్తులు పంపిణీ.

**-దాతల సహకారం ఏంతో విలువైనది**

**-సమాజ సేవకుడు పులి రాజశేఖర్ ను అభినందించిన ఉపాధ్యాయులు మండల ప్రజలు**



**సంగెం,సెప్టెంబర్19(ప్రజాజ్యోతి):** మండలంలోని తల్లిదండ్రులు లేని,తల్లిదండ్రులలో ఎవరో ఒకరు మాత్రమే ఉన్న విద్యార్థుల కోసం దాతల సహకారంతో సమాజ సేవకుడు పులి రాజశేఖర్ ప్రొద్భలంతో శుక్రవారం రోజున కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ ప్రాంగణంలో తల్లిదండ్రులు,ఆస్తిపాస్తులు లేని కటిక నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు దసరా,బతుకమ్మ పండుగ సందర్భంగా నూతన వస్త్రాలు కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ కె.నీలిమ,అధ్యక్షతన కార్యక్రమం నిర్వాకులు సమాజ సేవకులు పులి రాజశేఖర్ ఆధ్వర్యములో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల విద్యాశాఖ అధికారి రాము మాట్లాడుతూ..విద్యార్థులకు అవసరమైన సహాయం అందజేయడంలో దాతల సహకారం ఎంతో విలువైనదని తెలిపారు.అదేవిధంగా మాజీ ఎంపీపీ కందకట్ల కళావతి నరహరి మాట్లాడుతూ..విద్యార్థిని విద్యార్థులకు బట్టలు ఇవ్వడంతో వారు చాలా సంతృప్తి చెందడం జరిగిందని,పిల్లలు ఈ కార్యక్రమన్ని స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్ లో మంచిగా చదువుకొవాలని సమాజానికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో దాతలు కందగట్ల నరహరి,మెట్టిపల్లి రమేష్,కుంటపల్లి ఉమాశంకర్,బొజ్జ సురేష్,రౌతు శ్రీనివాస్,నూర ఉపేందర్,ఇందూరి శివారెడ్డి,కొప్పుల గంగాధర్,చిట్టిమల్ల విజయ్,గాండ్ల రాజు,కుంటపల్లి సంతోష్ కుమార్,ఇప్పకాయల సందీప్,దొడ్డ సునీల్,వాసం సాంబయ్య,భాస్కర్,రౌతు కోటేశ్వర్,తరుణీ స్వచ్ఛంద సంస్థ కో-ఆర్డినేటర్ భవాని,ఉపాధ్యాయులు శిరీష,రేణుక,బోధన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జనహృదయనేత జన్మదిన వేడుకలు



**వెంకటాపురం సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి) :** ములుగు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జన్మదిన వేడుకలను వెంకటాపురం కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ అతిధి గృహం ఆవరణలో పార్టీ నాయకులు,కార్యకర్తలు కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి రాష్ట్ర మంత్రి సీతక్క అడుగుజాడల్లో నడుస్తూ,పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తూ చిన్నా,పెద్దా అనే తేడా లేకుండా సమన్వయంతో ఎల్లప్పుడూ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటున్న గొప్ప మానవత్వం కలిగిన నాయకుడని,భవిష్యత్తులో ఆయన ఉన్నతమైన పదవులు అధిరోహించాలని కోరుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చిడెం మోహన్ రావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిడెం సాంబశివరావు,మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్,యువ నాయకులు బాలసాని వేణు,యూత్ అధ్యక్షులు చిట్టెం సాయికృష్ణ,కిసాన్ సెల్ అధ్యక్షులు జల్లిగంపల కళాధర్ రావు,మాజీ ఎంపిటిసి కొండపర్తి సీతాదేవి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సాధన పల్లి శ్రీను,నాయకులు మద్దుకూరి ప్రసాదు,పిల్లారిశెట్టి మురళి,డార్ర రవి,చిట్యాల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## జోనల్ క్రీడలు విజయవంతం



**ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి (సెప్టెంబర్ 19):** ఎస్ జి ఎఫ్ మొగుళ్లపల్లి జోనల్ స్థాయి క్రీడోత్సవాలు విజయవంతంగా జరిగాయని ఎస్జీఎఫ్ మొగుళ్లపల్లి జోన్ చైర్మన్ మండల విద్యాధికారి లింగాల కుమారస్వామి తెలిపారు.ఈ సందర్భంగా జడ్పి హెచ్ ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పింగిలి విజయపాల్ రెడ్డి మాట్లాడుతూ చదువు, క్రీడలు విద్యార్థికి రెండు కళ్ళ లాంటివని విద్యార్థులు శారీరకంగా మానసికంగా దృఢంగా ఉన్నప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధిస్తారన్నారు. ఎస్ జి ఎఫ్ జోన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గుండెల్లి రాజయ్య మాట్లాడుతూ మొగుళ్లపల్లి, చిట్యాల, టేకుమట్ల మూడు మండలాల నుండి 450 మంది విద్యార్థులు అండర్ 14 అండర్ 17 విభాగాలలో బాల బాలికలు క్రీడోత్సవాలకు హాజరయ్యారని జోనల్ స్థాయిలో ఎంపికైన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు పంపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో , ఫిజికల్ డైరెక్టర్లు సూదం సాంబమూర్తి, బొమ్మ సందీప్ రెడ్డి, సంగినేని పృథ్వీరాజ్, బండి ప్రసాద్, నూకల లింగయ్య, గాజర్ల శ్రీనివాస్, మహేష్, అజయ్, స్వరూపారాణి, చాగంటి ఆనంద్, సుమత, ఉమా, వెన్నెల, శారద, అశోక్, శ్రీనివాస్, సుదర్శన్, నరేష్, సంఘ రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

## హన్మంతాపూర్ పాఠశాలకు క్రీడా దుస్తుల వితరణ

**ప్రజా జ్యోతి న్యూస్//నర్మెట్ట :**

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల, హన్మంతాపూర్ లో ఈరోజు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దూడల రమేష్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా దాత లయన్స్ క్లబ్ మాజీ జోన్ చైర్మన్ పజ్జురి జయహరి పాఠశాలలో చదువుతున్న 48 మంది విద్యార్థులకు లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ ఆటలాడే సమయంలో సౌకర్యవంతంగా ఉండాలని ఉద్దేశంతో వీటిని అందజేశారని ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు భాగస్వామ్యం కావడం అభినందనీయం అని, పది మందికి సహకరించే తపన మనిషిలో ఉంటేనే జన్మత సార్థత చేకూరుతుందని, తృప్తినిస్తుందని దాతలు విద్యార్థులకు అందిస్తే అది విద్యా వికాసానికి తోడ్పడుతుందని క్రియేటివ్విని పెంచుతుందన్నారు. ప్రతి సంవత్సరం తన సొంత ఊరి పాఠశాలకు సహాయ సహకారాలు అందించడం అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జనగామ అధ్యక్షులు బండ దయాకర్ కార్యదర్శి సిహెచ్ బాబు ట్రెజరర్ కాసం సుకుమార్ గ్రామ పెద్దలు పగడాల నర్సయ్య,కాల్వ అశోక్, ఈదునూరి సత్తయ్య, వల్లాల లక్ష్మయ్య, ఇరిగి యాదగిరి,పండుగ అంజయ్య, ప్రజ్ఞాపురం శ్రీధర్, ఉపాధ్యాయులు విద్యావతి, గుర్రాల కరుణాకర్, అంగన్వాడి టీచర్లు మమత, సంధ్య ఆయాలు అనిత, స్వప్న, ఐలమ్మ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



